పత్రికాప్రకటన కాకినాడ, 27.2.2019

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠంగా అమలు జరిగేట్లు పర్యవేక్షించేందుకు కలెక్టర్‌రేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తొలి మీడియా సమావేశాన్ని నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ తొలి రెండు రోజులు 25, 26 తేదీలలో నామినేషన్లు ఏమీ దాఖలు కాలేదని తెలియజేశారు. ఈ నెల 24వ తేదీ రాత్రి 7 గం.ల నుండి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిందని, కోడ్ అమలు పర్యవేక్షణకు రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్‌కుమార్ గాంధీ నోడల్ అధికారిగా యంసిసి టీములు ఏర్పాటు చేశామన్నారు. డిఎఫ్ఓ టెరిటోరియల్ నందన సలారియా ఇన్‌చార్జి అధికారిగా కలెక్టర్ ప్రాంగణలోని వివేకానంద ప్రజావాణి హాలులో యంసిసి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కోడ్ అమలు, ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు కంట్రోల్ రూమ్ నెంబర్లు 0884-2371950, 0884-2371951, టోల్‌ఫ్రీ నెం 1800-425-3077 లకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠ అమలు పర్యవేక్షణకు తూర్పు గోదావరి జిల్లాలో 74, పశ్చిమ గోదావరి జిల్లాలో 48 యం.సి.సి టీములను ఏర్పాటు చేసామన్నారు. ఓటర్లకు సమాచార సేవలు అందించేందుకు 1950 హెల్ప్‌లైన్ పని చేస్తోందని, ఇప్పటి వరకూ ఈ కేంద్రం సేవలను 6,012 మంది ప్రజలు వినియోగించుకోవడం జరిగిందన్నారు. స్వీప్ కార్యక్రమాల క్రింద ఈవియంలు, వివిపాట్ యంత్రాల వినియోగంపై జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రజలకు అవగాహనా శిభిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకూ 1,372 గ్రామాలు, ఆవాసాల పరిధిలో గల 2067 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన శిభిరాల ద్వారా లక్ష, 49 వేల 271 మందికి ఈ అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో ఓటర్లలో కనీసం 10 శాతంగా సుమారు 4 లక్షల మంది ఓటర్లకు ఓటింగ్ యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించాలని లక్ష్యం చేపట్టడం జరిగిందన్నారు. ఆలాగే డ్వాక్రా సంఘ సమావేశాలు, ఉపాధి హామీ పనుల ప్రదేశాలు, పింఛన్ పంపిణీ కేంద్రాల వద్ద కూడా ఈ శిభిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా ప్రతినిధులకు కూడా ఓటింగ్ యంత్రాల వినియోగంపై అన్ని నియోజక వర్గాల, మండలాల కేంద్రాలలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్ఓలు, తహశిల్దారులను ఆదేశించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా 12 మున్సిపాలిటీల పరిధిలో 76 హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ఓటర్లు తెలుసుకోవలసిన సమాచారాన్ని ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ అంశాలపై మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు కంప్యూటర్లు, ఇంటర్నెట్, ఫోన్‌లు, టివిలు తదితర సదుపాయాలతో కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియా ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసామని, ప్రతి రోజూ సాయంత్రం 4 లేదా 5 గంటలకు తాను లేదా జాయింట్ కలెక్టర్ లేదా ఈ ఎన్నికల ఏఆర్ఓగా వ్యవహరిస్తున్న డిఆర్ఓ మీడియా సమావేశం నిర్వహించి తాజా సమాచారం తెలియజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్‌కుమార్ గాంధీ, డిఎఫ్ఓ నందన సలారియా, డిఆర్ఓ యం.వి.గోవిందరాజులు, మీడియా సెంటర్ ఇన్‌చార్జి ఎస్‌డిసి సుధారాణి, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, ఏపియంఐపి పిడి రామ్మోహనరావు పాల్గొన్నారు.

( ఎన్నికల మీడియా కేంద్రం ద్వారా జారీ)